# ఆత్మక్షోభ

-కోలపల్లి ఈశ్వర్

రాత్రి ఒంటిగంట ప్రాంతంలో సెల్‌ఫోన్ రింగవుతుంటే మెలకువ వచ్చింది ఎఎస్పీ మన్మోహన్‌కి.

ఆవులిస్తూ చేతిని చాపి బెడ్ ప్రక్కన టేబుల్ మీదున్న మొబైల్ ఫోన్‌ని అందుకున్నాడు. ఎవరు చేశారో గానీ మాట్లాడకుండానే కట్ అయిపోయిందా కాల్. విసుక్కుంటూ నిద్రకు ఉపక్రమించబోతున్న మన్మోహన్ వరండాలో బ్రౌనీ పెద్దగా మొరగడంతో కాస్త అలర్ట్ అయ్యాడు. రెండునిముషాల పాటు అదట్లా మొరుగుతూనే ఉంది. అతని భార్య శ్రీలేఖకు నిద్ర చెదిరిపోయింది.

అతను బెడ్ మీంచి దిగి కిటికీలోంచి పరిసరాల్ని అబ్జర్వ్ చేశాడు ఎటువంటి అలికిడీ లేదు. కాస్సేపటికి బ్రౌనీ అరవడం మానేసింది. తలుపులు తెరచి చూడాలనుకున్న మన్మోహన్ ఆ ప్రయత్నాన్ని విరమించుకుని తిరిగి పడుకున్నాడు.

శ్రీలేఖ బాత్‌రూమ్‌కెళ్లింది.

వెల్లకిలా పడుకుని కళ్ళు మూసుకుని ఉన్న మన్మోహన్ ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. ఎవరో సన్నగా మూలుగుతున్న ధ్వని...అది అంతకంతకూ ఎక్కువై రోదనలోకి మారింది.

శ్రీలేఖ అటాచ్డ్ బాత్‌రూం తలుపుల్ని తెరుచుకుని వచ్చి భర్త ప్రక్కనే కూర్చుంటూ-

"ఏంటీ నిద్ర రావడం లేదా?" అని అడిగింది బెడ్ ప్రక్కనే ఉన్న మంచినీళ్ల గ్లాసు అందుకుంటూ.

అతనామె ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా అడిగాడు.

"లేఖా? ఎవరిదో ఏడుపు వినపడుతోంది కదూ?!"

శ్రీలేఖ అతని వంక ఆశ్చర్యంగా చూసింది మంచినీళ్ళు తాగడం ఆపి.

చెవులు రిక్కించి ఆలకించి చెప్పింది "నాకేం వినపడ్డం లేదే!"

"నో..స్త్రీ గొంతు స్పష్టంగా వినిపిస్తోంది"

"మీకు పిచ్చి పట్టింది" చెప్పింది శ్రీలేఖ.

తన చెవుల్ని చిల్లులు పొడిచేస్తున్న రోదన ధ్వని, తన భార్యకు వినిపించకపోవడం విడ్డూరంగా అనిపించింది మన్మోహన్‌కు.

"జాగ్రత్తగా విను"

"బాబోయ్.. నాకేం విన్పడ్డంలేదు. చివరకు చీమ చిటుక్కుమన్న శబ్దం కూడా" చెప్పిందామె.

"సరే పడుకో" చెప్పాడు.

"మీరు పడుకోరా?" అడిగిందామె పడుకుని ఆవులిస్తూ.

"కాస్సేపు చదువుకుని పడుకుంటా"

శ్రీలేఖ క్షణాల్లో నిద్రలోకి జారుకుంది.

మన్మోహన్ మెల్లగా లేచాడు. అతను లేస్తుండగానే బ్రౌనీ మళ్లీ మొరగడం మొదలెట్టింది.

వరండాలో లైటు వెలగడానికి లోపల హాల్లోనే ఉన్న స్విచ్ నొక్కాడు. వెంటనే తలుపు తీశాడు.

యజమానిని చూడగానే ఓ దిక్కుకేసి పాయింటవుట్ చేసినట్టుగా చూస్తూ మొరగడం ఎక్కువ చేసింది బ్రౌనీ.

సరిగ్గా అది చూస్తున్న వైపు నుండే రోదన ధ్వని వస్తున్నదని అర్థమైందతనికి. కాంపౌండ్ వాల్ లోపల ఉన్న చెట్లన్నీ లైట్ వెలుతుర్లో స్పష్టంగా కన్పిస్తున్నాయి.

బ్రౌనీ చూస్తున్న వైపు కదిలాడు. అక్కడెవరూ లేరు.

కానీ ఏడుపు మాత్రం స్పష్టంగా వినబడుతోంది.

"ఎవరు? ఎవరది?" గట్టిగా అరిచాడు.

తక్కున ఆగిపోయింది ఏడుపు. దాంతోపాటు బ్రౌనీ మొరగడం కూడా ఆగిపోయింది.

"దాక్కుంటావెందుకు? ముందుకిరా..." గద్దించాడు.

"నేను...మీ ముందే ఉన్నాను" చెప్పిందా స్వరం.

"నాక్కనబడ్డంలేదే!" కళ్లు చిట్లించి చూస్తూ అడిగాడు.

"మీక్కనబడే శక్తి నాకు లేదు సార్. కనీసం నా స్వరాన్ని వినగలుగుతున్నారు. అది నా అదృష్టం"

"ఇంతకీ నువ్వెవరు?"

"నాతో రండి" చెప్పిందా స్వరం.

ఎఎస్పీ ఒక్క క్షణం సందిగ్ధంలో పడ్డాడు.

"భయపడుతున్నారా?"

వెంటనే సెట్‌రైట్ అయ్యాడు. "నథింగ్... పద. అన్నట్టు నువ్వు నాకు కనబడ్డంలేదు. ఎలా అనుసరించడం?"

"మీ కుక్కకు నేను కనిపిస్తున్నాను. దాన్ని ఫాలో అవుతూ రండి" చెప్పిందా స్వరం.

బ్రౌనీ గొలుసు చేతిలోకి తీసుకుంటున్నప్పుడు గుమ్మంలో నిలబడి కంగారుగా అడిగింది శ్రీలేఖ.

"ఏంటండీ ఈవేళప్పుడు మీరెక్కడికి?"

"ఇప్పుడే వస్తా. తలుపేసుకో" భార్యతో చెప్పి బ్రౌనీనీ అనుసరించాడు.

నిర్మానుష్యంగా ఉన్న సందులు గొందులు తప్పి అతడినారోడ్‌మీదికి తీసుకెళ్లింది బ్రౌనీ.

ఆరోడ్డు నేరుగా శ్మశానానికి దారితీస్తుందని మన్మోహన్‌కు తెలుసు.

ఒక్క క్షణం తటపటాయించినా చివరికి ముందుకే కదిలాడు.

★★★

శ్మశానంలోకి ప్రవేశించగానే బ్రౌనీ గందరగోళంగా అరవడం మొదలుపెట్టింది.

మన్మోహన్ బ్రౌనీని అరవొద్దని హెచ్చరిక చేస్తుండగా అందా స్వరం. "సర్..ఇదే సర్ నా సమాధి!"

"అంటే నువ్వు ఆత్మవా?!"

"అవున్సర్"

మన్మోహన్ వెన్నుపూసలో చిన్న జలదరింపు.


పొడవుగా, గుట్టగా ఉన్న మట్టి చుట్టూ తిరుగుతూ చిన్నగా అరిచింది బ్రౌనీ.

మన్మోహన్ ఆ సమాధికేసి నిర్నిమేషంగా చూశాడు. చిక్కని చీకట్లో అస్పష్టంగా కనబడుతోందది.

ఆ సమాధికి కుడివైపుగా ఉన్న ఓ పెద్ద వృక్షం. మొదట్లో చీలి కూర్చోవడానికి అనువుగా ఉంది. అక్కడ కూర్చుంటూ అన్నాడు మన్మోహన్.

"సరే...నువ్వు చెప్పదలుచుకన్నదేదో చెప్పు" ఆత్మ చెప్పడం ప్రారంభించింది.

★ ★ ★




"నా పేరు హేమలత. మాది సామాన్య కుటుంబం. మా నాన్న అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన చిరుద్యోగి. మా అమ్మానాన్నలకు నేనొక్కత్తినే సంతానం కావడంతో అల్లారుముద్దుగా పెంచారు. నాకు ముందూ వెనకా పిల్లలెవరూ లేకపోవటాన మంచి సంబంధం చూసి కట్నం ఘనంగానే ఇచ్చి పెళ్లి చేశారు. నాకు పెళ్లయ్యేనాటికి నా భర్త నిరుద్యోగి.

బీటెక్ చదివి కూడా ఉద్యోగం లేక కాన్వెంట్‌లో టీచర్‌గా పనిచేస్తుండేవారు. నన్ను చేసుకున్న సంవత్సరానికల్లా ఆయన చదువుకి తగిన ఉద్యోగం వచ్చింది. అంతవరకూ నన్ను ప్రేమగా చూసుకున్న ఆయనలో విపరీతమైన మార్పు వచ్చేసింది. నన్ను కాక ఇంకెవర్ని చేసుకున్నా తనిప్పుడు అమెరికాలో సెటిల్ అయి ఉండేవాణ్ణని నసుగుతూండేవారు. మనసు గాయపడ్డా మౌనంగా భరించాను. ఉన్నట్టుండి నా ఆరోగ్యం క్షీణించసాగింది.

రోజురోజుకీ అమిత నీరసంగా అయిపోసాగాను. కూర్చుంటే లేవలేని స్థితికి వచ్చేశాను. నాన్న వచ్చి నన్ను ఇంటికి తీసుకెళ్తానంటే నా భర్త ఒప్పుకోలేదు. నన్ను వదిలి క్షణం ఉండలేనన్నాడు. బలానికి పళ్ళూ టానిక్‌లూ తెచ్చిపడేసి తనే ప్రేమగా దగ్గరుండి అందించేవాడు.

గాయపడ్డ నా మనసు తేరుకుంది గానీ శరీరం మాత్రం క్షీణించసాగింది. నేను బ్రతికి నా భర్త ప్రేమను సంపూర్ణంగా పొందేలా చేయమని దేవుడిని వేడుకునేదాన్ని.

కానీ భగవంతుడు నా మొరను ఆలకించలేదు. మరీ బెడ్ రిడెన్ అయిపోయాను. లేవడానికి ప్రయత్నిస్తే కళ్లు చీకట్లు కమ్మేవి.

వళ్లంతా చెమటలు పట్టేవి.

గుండె దడదడ కొట్టుకునేది.

ఇక నేను బ్రతకనని నాకు తెలిసిపోయింది. ఉన్నట్టుండి ఓరోజు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాను.

నేను స్పృహలోకి వచ్చేసరికి నా భర్త "ఆరునెలలుగా ఆర్సనిక్ ఇస్తున్నా. ఇంకా బ్రతికే ఉంది. మరీ మొండిప్రాణం" అనడం వినిపించింది.

"ఇవాల్టితో అయిపోయినట్టేలే" అంటోంది మా ఆడపడుచు.

"అమ్మాయ్ రూపా! ఆ సంబంధం ఖాయమేగా!" అన్నది మా అత్తగారు.

"ఆఁ...ఆఁ...ఈ పీడ విరగడైతే చాలు. అన్నయ్య అలేఖ్యను చేసుకుని అమెరికా వెళ్లడం ఖాయం" అంటోంది మా ఆడపడుచు.

"మళ్లీ స్పృహలోకొచ్చినట్టుంది. గొంతు నొక్కేస్తే!" అంది మా ఆయన స్వరం.

"మరీ అమాయకుడివిరా! ఎట్లా బతుకుతావో ఏమో! అట్లా చేస్తే అన్యాయంగా పట్టుబడిపోము. దొరక్కుండా తప్పించుకోవాలనేగా ఆహారంలో ఆర్సెనిక్ ఇస్తూ వస్తున్నది. ఇవ్వాళ కాకపోతే రేపు పోతుంది. తొందరపడకు" అన్నాడు మా మామయ్య.

అయితే ఆయనన్న రేపటివరకూ నేనాగలేకపోయాను. ఆర్సెనిక్ ప్రభావం ఏమాత్రమో నాకు తెలీదుగానీ వాళ్ళు చేసిన కుట్రకు నా గుండె బద్ధలైంది. ఇక నేను కళ్ళు తెరవనేలేదు.

నాది దీర్ఘకాలపు అనారోగ్యపు చావుగా నిర్ణయించి ఇక్కడ పాతిపెట్టారు. ఇప్పటికిది జరిగి నాలుగురోజులైంది.

ఈ అన్యాయ్యాన్ని ఎలాగైనా వెలుగులోకి తేవాలనుకున్నాను.

అందుకే ఆత్మరూపంలో ఈ నాలుగురోజులుగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి చెందిన ఎంతోమందితో మాట్లాడడానికి ప్రయత్నించాను. ఎవరికీ నా మాటలు వినబడలేదు. ఇవ్వాల్టికి నా కృషి ఫలించింది. నా స్వరాన్ని మీరు వినగలిగారు"

ఆ ఆత్మ చెప్పిందంతా విన్నాక మన్మోహన్ దీర్ఘంగా నిట్టూర్చాడు. అతడి మనసెందుకో కత్తితో కోస్తున్నట్లుగా అన్పించింది.

"సర్... నేనిక్కడ సమాధైపోయినా నాకు బాధలేదు. కానీ ఈ నిజం సమాధైపోకూడదు. అట్లా జరిగిందంటే వాళ్లు మరో ఆడపిల్లకు సమాధి సిద్ధం చేస్తారు" ఆత్మ అంది.

మన్మోహన్ చెప్పాడు-

"దోషుల్ని పట్టుకుని శిక్షించి తీరతాను. ప్రామిస్"

★ ★ ★

హత్య చేయబడిన వ్యక్తికి అనుమానం రాకుండా ఉండాలంటే రుచిలేని విషాన్ని ఇవ్వాలి.

మరీ గాఢమైంది కాకుండా శరీరంలోకి నెమ్మదిగా చేరి క్రమంగా చంపేదిగా ఉండాలి.

అట్లాంటి విషం ఆర్సెనిక్.

అందుకే అనుమానం రాకుండా ఆహారంతో పాటూ దాన్ని హేమలతకు ఇచ్చి చంపారు.

శరీరంలోకి తీసుకున్న ఆర్సెనిక్ క్రమేపీ వెంట్రుకల్లోకి చేరుకుంటుందని డాక్టర్లకు తెలుసు.

అందుకే హేమలత శవాన్ని సమాధి నుండి బయటకు తీసి తల వెంట్రుకల మీద పరిశోధన చేశారు.

ఆమె తలవెంట్రుకల్లో ఉండవలసినదాని కన్నా ఆర్సెనిక్ పదిహేనురెట్లు ఎక్కువగా ఉన్నట్టు రూఢీ అయింది.

హేమలత భర్తకు యావజ్జీవ కారాగారశిక్ష, అత్తమామలకూ, ఆడపడుచుకూ అయిదేళ్ల కఠిన కారాగారశిక్ష విధించబడింది.

★ ★ ★


"నేన్నమ్మను" ఖచ్చితంగా చెప్పింది శ్రీలేఖ.

"హేమలత హత్య వ్యవహారం తెలిసిన ఎవరో అట్లా ఆత్మలా మాట్లాడి మీ డిపార్ట్‌మెంట్‌ను అలర్ట్ చేసి ఉంటారు. అంతేగానీ ఆత్మ స్వయంగా వచ్చి మీతో మాట్లాడిందంటే ఇటీజ్ అబ్సర్డ్"

"తెలిసినవాళ్ళు నేరుగా వచ్చి రిపోర్ట్ ఇస్తారు గానీ ఆత్మలా నటించాల్సిన ఖర్మేంటి?" అతనడిగాడు.


"సాక్షికి రక్షణ ఉందా మనదేశంలో!? అట్లా రిపోర్టు ఇచ్చిన మరుక్షణం ఆమెను క్రిమినల్స్ చంపేయరూ!"

"సరే! ఆత్మాగీత్మా ట్రాష్ అంటావ్"



## ఇంటి గొడవ

'బొమ్మరిల్లు'తో తెలుగులో క్రేజీ హీరోగా మారిన తమిళ యువకుడు సిద్ధార్థ- 'రంగ్ దే బసంతీ' సినిమా ద్వారా హిందీ తెరకి కూడా పరిచయం అయ్యాడు. ఈ సినిమా సిద్ధార్థకి మంచి పేరు తెచ్చింది.ఇప్పుడు తాజాగా డేవిడ్ ధావన్ దర్శకత్వం వహించే కొత్త హిందీ చిత్రంలో సిద్ధార్థ హీరోగా ఎన్నికైనట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే భార్యతో గొడవపడిన సిద్ధార్థ ఆమెతో త్వరలో తెగతెంపులు చేసుకుంటున్నట్టు వార్తలొస్తున్నాయి. అన్నట్టు ఎంఎస్.రాజు ఈ బొమ్మరిల్లు హీరోతో మరోచిత్రం తీయబోతున్నాడు.



"యస్"

"నా అనుభవం అబద్ధమంటావ్"

"యస్"

"థ్యాంక్ గాడ్. పోలీస్‌కమీషనర్ నీలాంటివాడు కాదు గనుక ఆత్మాలేదు గీత్మాలేదు పోవయ్యా అనలేదు. అలా అనుంటే హేమలత కేసు వెలుగు చూసేదే కాదు"

"అదికాదండీ! మరి మీకూ, బ్రౌనీకి వినబడ్డ స్వరం నాకెందుకు వినబడ లేదు?" అంది శ్రీలేఖ.

"పోనీ నువ్వన్నట్టు మనిషి ఆత్మలా నటించిందనుకో. మనిషి స్వరం నీకూ వినబడాలిగా!?" అన్నాడు మన్మోహన్.

"సర్లే... నిద్రొస్తోంది పడుకోండి" ఇంకేమీ అనలేక శ్రీలేఖ లైట్ ఆర్పి బెడ్ లైట్ వేసింది.

అర్థరాత్రి దాటాక బ్రౌనీ భయంకరంగా మొరగడం మొదలెట్టింది. ఇద్దరికీ ఒకేసారి మెలకువ వచ్చింది.

"ఏమండీ!" శ్రీలేఖ భయంగా భర్త చేతిని గట్టిగా పట్టుకుంది. ఆమె ముఖంలో బెదురు కనబడుతోంది.

ఎవరో వెక్కి వెక్కి ఏడుస్తున్న ధ్వని.

మన్మోహన్ వరండాలో లైటు వేసి తలుపులు తెరిచాడు. బ్రౌనీ చూసి మొరుగుతున్న దిక్కుగా నడిచాడు. శ్రీలేఖ అతని చేతినలాగే పట్టుకుని అతని వెంట నడిచింది.

"హేమలతా!" మన్మోహన్ పిలిచాడు.

"సర్! మీకు నాకృతజ్ఞతలు చెప్పుకుందామని వచ్చాను"

"ఇక్కడ కృతజ్ఞతలతో పనేముంది? నా డ్యూటీ నేను చేశాను. ఇంకా నా డ్యూటీ నేను సక్రమంగా నిర్వర్తించడానికి కారణమైన నీకు నేను థ్యాంక్స్ చెప్పాలి"

"ఏమండీ! నిజంగా ఆత్మ మీతో మాట్లాడుతోందా?" అంది శ్రీలేఖ ఇంకా నమ్మకం కుదరనట్టుగా మొహం పెట్టి.

మన్మోహన్ భార్య మాటలకు తలాడించి హేమలత ఆత్మను అడిగాడు.

"నీ స్వరం నాకు మాత్రమే వినబడి నా భార్యకు వినబడకపోవడానికి కారణం ఏమిటి? ఆమె ఆత్మ ఉందంటే నమ్మడంలేదు..."

హేమలత ఆత్మ ఒక్క క్షణం ఆలోచించి అంది.

"సర్! మీతో నేను మాట్లాడ్డానికి ముందు మీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన చాలామంది పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడ్డానికి ప్రయత్నించాను. కానీ వాళ్ళెవ రికీ నా స్వరం వినబడలేదు. మీకు మాత్రమే వినబడింది. అంత మాత్రమే నాకు తెలిసింది. వస్తా సర్... జన్మజన్మలకీ మీ రుణం తీర్చుకోలేను"

హేమలత ఆత్మ వెళ్ళిపోయింది.

* * *

"ఇలకోళ్ళూ, గబ్బిలాలూ హెచ్చుస్థాయిలో పెట్టే కూతలను కొందరు విన లేరు. పిచ్చుకల కిచకిచలు కూడా వినిపించని వారుంటారని భౌతిక శాస్త్రవేత్త టిండాల్ అంటాడు.

సాధారణంగా మన పరిసరాల్లో కలిగే కంపనాలన్నింటినీ మన చెవి విన లేదు. సెకండుకు 16కంటే తక్కువగా, 15వేల నుండి 22వేల కంటే ఎక్కువగా కంపనాలు గల ధ్వనులను మానవులు వినలేరు.

అయితే హెచ్చుస్థాయిలో గల కంపనాలు వినగలిగే సామర్థ్యం మనిషి మనిషికీ మారుతుంది. ఆ కారణం చేతనే అప్పుడప్పుడు వింతలు జరుగుతూ ఉంటాయి.

ఒకరికి స్పష్టంగా వినిపించే తారాస్థాయి స్వరం మరొకరికి అస్సలు వినబ డదు. అంటే కొందరికి మాత్రమే అతీతధ్వనులను వినే శ్రవణశక్తి ఉంటుంది. ఆ అద్భుతశక్తి ఉంది గనుకనే హేమలత మాటలు నీ భర్తకు మాత్రమే వినబ డ్డాయి.

ఇక బ్రౌనీ విషయానికొస్తే కుక్కలు అతీతధ్వనులను వినగలవని సోవి యట్ శాస్త్రవేత్త పావ్లోవ్ ప్రాక్టికల్‌గా రుజువు చేశాడు. సెకండుకు 38వేల కంప నాలు గల ధ్వనుల దాకా వినగలవవి. అందుకే బ్రౌనీక్కూడా ఆ ఆత్మ స్వరం వినబడింది" శ్రీలేఖ తండ్రి చెప్పాడు. అతను ఫిజిక్స్ లెక్చరర్.

"అంటే ఆత్మలు చేసే ధ్వనులు, అతీతధ్వనుల కిందకి వస్తాయన్నమాట" శ్రీలేఖ అంది.

"అఫ్‌కోర్స్.... ఆత్మలున్నాయని నమ్మేవాళ్ళంతా అట్లాగే అనుకోవచ్చు" చెప్పాడాయన.

"నమ్మక చేసేదేం ఉంది నాన్నా! కళ్ళముందు జరిగిన అనుభవం మరి!" చెప్పింది శ్రీలేఖ.

★

## జైల్లోకి డ్రగ్స్ రవాణా

తీహారు జైలులో సిగరెట్లు, డ్రగ్స్ లాంటివి డబ్బులకి దొరుకుతుం టాయి. అధికారులకు ఈ విషయం తెలిసినా ఎవరూ దీన్ని అరికట్టలేకపో తున్నారు. జైలు కాంపౌండు గోడలమీదనుంచి తరచూ టెన్నిస్ బంతులు ఎగిరి వస్తుంటే ఎవరో పిల్లలు పొరపాటున అలా విసురుతున్నారని అధికా రులు భావించారు. అనుమానం వచ్చి బంతుల్ని చీల్చి చూస్తే వాటిలో డ్రగ్స్ కనిపించాయిట. 1050 ఖైదీలుండే చోట 1800 మంది ఖైదీలుండ డంవల్ల తనిఖీకి కష్టతరమవుతోందని, ఉద్యోగులు ఖైదీలతో లాలూచీ పడడం పెద్ద తలనొప్పిగా తయారైందని అధికారులు వాపోతున్నారు.

## ఎలర్జీలను ఎదుర్కొనవచ్చు

అమెరికాలో ఎలిజిబెత్ అనే 14 నెలల పిల్ల ఆడుకుంటూ వేరుసెనగతో చేసిన బటర్‌ని ముఖానికి పులుముకుంటే ఊపిరాడక ఉక్కిరిబిక్కిరైంది. వేరుసెనగ అంటే ఆ పిల్లకి ఎలర్జీ అని డాక్టర్లు నిర్ధారించారు. పరిశోధనలు చేసి చివరికా వేరుసెనగనే కొంచెం కొంచెం ఆ పిల్లకి అలవాటు చేయడమొ క్కటే దానికి విరుగుడు అని కనిపెట్టి అమలు జరిపారు. ఆ పిల్లకి ఏడేళ్లు వచ్చేసరికి ఆ ఎలర్జీ మటుమాయమైందిట. దుమ్ము తగిలితే పిల్లలకి రోగా లొస్తాయని భావించి సుకుమారంగా పెంచే తల్లులకిది హెచ్చరిక అని, దేనివలన ప్రమాదమని భావిస్తారో దాన్నే కొద్దికొద్దిగా అలవాటు చేయడం వల్ల ఎటువంటి ఎలర్జీలు బాధపెట్టవని వైద్యనిపుణులు చెబుతున్నారు.

-తటవర్తి

